క్లుప్తంగా

ప్రభుత్వ పాఠశాలకు సామగ్రి బహూకరణ



బీరువాలు, సామగ్రి అందజేస్తున్న డాక్టర్ రాంబాబు, ఎంఈఓ

నడిగూడెం : నడిగూడెంలోని శ్రీ కొల్లు పాపయ్య చౌదరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థి, డాక్టర్ పాలడుగు రాంబాబు తన తల్లిదండ్రులు పాలడుగు వెంకట సుబ్బమాంబ, వెంకట కోటేశ్వరరావుల జ్ఞాపకార్థం పాఠశాలకు రూ.30 వేల విలువైన సామగ్రిని గురువారం బహూకరించారు. రెండు బీరువాలు, కంప్యూటర్ టేబుల్, ఎలక్ట్రానిక్ సామగ్రిని ఎంఈఓ సలీం షరీఫ్ చేతుల మీదుగా హెచ్ఎం శోభన్‌బాబుకు అందజేశారు. ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత



మల్లయ్య కుటుంబానికి ఆర్థికసాయం అందజేస్తున్న బీఆర్ఎస్ యూత్ సభ్యులు

మోతె : మండలంలోని హుస్సేన్‌బాద్ గ్రామానికి చెందిన రేక మల్లయ్యయాదవ్ మంగళవారం దురాజ్‌పల్లి వద్ద జాతీయ రహదారిపై జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో గురువారం బీఆర్ఎస్ పార్టీ మోతె మండల యూత్ అధ్యక్షుడు ఎస్కే జానీపాషా, యూత్ సభ్యుడు బాధిత కుటుంబసభ్యులకు రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో దోసపాటి మహేష్, పి.వేణు, గంట లక్ష్మణ్, సతీష్, నవీన్, ఉపేందర్, మధు, శ్రీకాంత్, తదితరులు ఉన్నారు.

పేదలకు భూపంపిణీ చేపట్టాలి



రైతు సంఘం సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న కంబాల శ్రీనివాస్

నేరేడుచర్ల : ప్రభుత్వం భూ పునర్ పంపిణీ ప్రక్రియ చేపట్టాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కంబాల శ్రీనివాస్ అన్నారు. గురువారం మండలంలోని బొడలదిన్నలో రైతు సంఘం సభ్యత్వ నమోదును ప్రారంభించి మాట్లాడారు. అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ సిలింగ్ యాక్టును తీసుకొచ్చి పేదలకు భూమి ఇప్పించారన్నారు. ప్రస్తుతం 80 శాతం భూమి కొంతమంది భూస్వాముల చేతుల్లో ఉందని, భూసేకరణ చేపట్టి భూ పంపిణీ చేపట్టాలన్నారు. ప్రభుత్వం కౌలు రైతులకూ రైతు బీమా, రైతు బంధు పథకాన్ని వర్తింపజేయాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ధనుంజయనాయుడు, మండల కార్యదర్శి సింహాద్రి, రావుల సత్యం, కత్తి శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, గంగరాజు, లింగరాజు, రాములు, శ్రీరాములు, శ్రీను తదితరులున్నారు.

ఓటరు జాబితాలో అవకతవకలు సవరించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న టీడీపీ నాయకులు

కోదాడరూరల్ : ఓటరు జాబితాలో అవకతవకలను సవరించి రానున్న ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ ముత్తినేని సైదేశ్వరరావు, కాపుగల్లు పీఏసీఎస్ చైర్మన్ నంబూరి సూర్యంలు కోరారు. రెండు చోట్ల ఉన్న ఓట్లను తొలగించాలని కోరుతూ గురువారం స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. అనేక మందికి పట్టణంతో పాటు గ్రామాల్లో ఓట్లు ఉన్నాయని వారిని గుర్తించి ఒక చోటమాత్రమే ఓటు ఉండే విధంగా ఓటరు జాబితా తయారు చేయాలన్నారు. అదేవిధంగా బీఎల్ఓలు వార్డుల్లో మరణించిన, వివాహాలు చేసుకొని వెళ్లిపోయిన వారి ఓట్లను కూడా తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఉప్పగండ్ల శ్రీనివాస్, రాష్ట్ర మహిళ కార్యదర్శి ఉప్పగండ్ల సరోజ, ఉన్నం హనుమంతరావు, నాగరాజు, సహదేవ్, రేవంత్‌రెడ్డి, పుల్లారావు తదితరులు ఉన్నారు.

రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలి



దరఖాస్తులు తీసుకుంటున్న ఏఓ

చిలుకూరు : అర్హత కలిగిన రైతులు రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి శ్రీధర్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతుల వద్ద నుంచి రైతుబంధు దరఖాస్తులు స్వీకరించి మాట్లాడారు. కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు వచ్చిన రైతులు రైతుబంధుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓలు చంద్రశేఖర్, శిరీష పాల్గొన్నారు.

అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ



కోదాడఅర్బన్ : తొలి, మలి దశ ఉద్యమకారులను సత్కరిస్తున్న ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, తదితరులు



కోదాడరూరల్ : అన్నెం అంజిరెడ్డిని సన్మానిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్య



హుజూర్‌నగర్‌లో అమరవీరుల స్మారక స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న మున్సిపల్ పాలకవర్గం, నాయకులు

కోదాడఅర్బన్ : త్యాగాల పునాదులపై ఏర్పడిన తెలంగాణలో అమరుల ఆశయ సాధన, స్వపరిపాలన లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం కోదాడలోని పబ్లిక్ క్లబ్ ఆడిటోరియంలో అమరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా తొలి, మలి దశ ఉద్యమకారులు 200 మందిని ఎమ్మెల్యే సత్కరించారు. అంతకుముందు అమరవీరుల చిత్రపటాలకు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను ఎన్నడూ మర్చిపోలేదన్నారు. రాష్ట్ర సాధనకు అసువులు బాసిన అమరవీరుల త్యాగాలను, పోరాటాలకు చిహ్నంగా బీఆర్ఎస్ ప్రభుత్వం హైదరాబాద్ నడిబొడ్డున అమరవీరుల స్థూపాన్ని ఆవిష్కరించిందన్నారు. కార్యక్రమంలో ఉద్యమకారులు సీతారాంరెడ్డి, మట్టపల్లి శ్రీనివాస్‌గౌడ్, విశ్వేశ్వరరావు, కదారి వెంకటయ్య, కస్తూరి నర్సయ్య, సట్టు నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, డాక్టర్ దశరథ, మధు, శాంత, ఉపేంద్ర, ప్రభాకర్‌రెడ్డి, కవిత, భాగ్యమ్మ, బీఆర్ఎస్ నాయకులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

కోదాడరూరల్ : తొలి, మలి దశ ఉద్యమంలో ఎందరో ప్రాణాలు అర్పించారని, అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం అని ఎంపీపీ చింత కవితారాధారెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో దశాబ్ది ఉత్సవాల ముగింపు కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన అమరవీరుల సంస్మరణ సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఎంపీడీఓ విజయశ్రీ, ఎంపీఓ నాగేశ్వరరావు, సిబ్బంది ఉన్నారు.

రామలక్ష్మీపురంలో..

మండలంలోని రామలక్ష్మీపురంలో మలిదశ ఉద్యమంలో తెలంగాణ కోసం ఆత్మబలిదానం చేసుకున్న అన్నెం అనిత తల్లిదండ్రులు అంజిరెడ్డి, రామసీతమ్మను గ్రామపంచాయతీలో సన్మానించారు. అలాగే జిల్లా కేంద్రంలో మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ బడుగుల లింగయ్యలు వారిని సన్మానించారు.

కాపుగల్లులో..

మలిదశ ఉద్యమంలో తెలంగాణ కోసం ఉస్మానియా యూనివర్సిటీలో ప్రాణాలర్పించిన మీగడ సాయికుమార్ విగ్రహానికి గ్రామస్తులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పీఏసీఎస్ చైర్మన్ నంబూరి సూర్యం గ్రామస్తులు పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా గురువారం మున్సిపాలిటీ కార్యాలయంలో అమరుల సంస్మరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరుల త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం కౌన్సిల్ తీర్మానం చేసి ఆమోదించారు. అనంతరం అమరుల స్థూపానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో చైర్‌పర్సన్ గెల్లి అర్చనరవి, వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..

పట్టణ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మెయిన్ రోడ్డులోని అమరవీరుల స్థూపానికి, టౌన్ హాల్ ఆవరణలోని తెలంగాణ అమరవీరుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్‌గౌడ్, మున్సిపల్ చైర్ పర్సన్ అర్చనరవి, వైస్ చైర్మన్ నాగేశ్వరరావు, ఎంపీపీ గూడెపు శ్రీను, మున్సిపల్ మాజీ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్, నాయకులు కేఎల్ఎన్ రెడ్డి, హరిబాబు, పిచ్చయ్య, కౌన్సిలర్లు, మలిదశ ఉద్యమకారులు, మహిళలు పాల్గొన్నారు.

చింతలపాలెంలో..

చింతలపాలెంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం అమరవీరుల చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంపీపీ కె.వెంకటరెడ్డి, వైస్ ఎంపీపీ శ్రీనివాసరావు, ఎండీఓ శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ సైదిరెడ్డి, ఉపాధి హామీ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

అమరుల ఆశయసాధనకు కృషిచేయాలి

చిలుకూరు : తెలంగాణ అమరవీరుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎంపీపీ బండ్ల ప్రశాంతి కోటయ్య అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం చిలుకూరులో తెలంగాణ అమరవీరుడు కస్తూరి అంజయ్య స్థూపం వద్ద ప్రజాప్రతినిధులు, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఈదయ్య, ఎంపీఓ పాండుయాదవ్, సర్పంచ్ బాబు, ఎంపీటీసీ రమణ నాగయ్య, డీఎల్‌పీ డైరెక్టర్ నర్సయ్య, సొసైటీ, గ్రంథాలయం చైర్మన్లు జనార్దన్, వెంకటి, పీఆర్ ఏఈ లక్ష్మారెడ్డి, ఏఓ శ్రీధర్, కార్యదర్శి శోభన్‌బాబు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పాలకవీడు : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం తొలి, మలి దశ ఉద్యమాల్లో అసువులు బాసిన అమరుల త్యాగం మరువలేనిదని ఎంపీపీ భూక్యా గోపాల్ అన్నారు. రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శ్రీకాంతాచారి చిత్రపటానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండల వ్యాప్తంగా ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, గ్రామపంచాయతీల్లో అమరులకు శ్రద్ధాంజలి ఘటించి మౌనం పాటించారు.

గరిడేపల్లి : మండల కేంద్రంతో పాటు లక్ష్మీపురం, పొనుగోడు, కీతవారిగూడెం, వెంకట్రాంపురం తదితర గ్రామ పంచాయతీలు, ప్రభుత్వ కార్యాలయాల్లో గురువారం అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సర్పంచ్ సీతారాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి రేణుక, ఉప సర్పంచ్ సైదాబీరాజ మహ్మద్, ఫీల్డ్ అసిస్టెంటు సరిత, వార్డు సభ్యులు, అంగన్‌వాడీ, ఆశ, ఆరోగ్య సిబ్బంది, వీఏఓలు, తదితరులు ఉన్నారు.

నేరేడుచర్ల : తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేరేడుచర్ల మున్సిపాలిటీ కార్యాలయంలో గురువారం అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరులను స్మరించుకున్నారు. సమావేశంలో మున్సిపల్ చైర్మన్ చందమళ్ల జయబాబు, వైస్ చైర్ పర్సన్ చల్లా శ్రీలతారెడ్డి, కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు వెంకట్‌రెడ్డి, నాగయ్య, షహనాజ్, బాషా, సరితసైదిరెడ్డి, సాయి, సరిత, లలిత, సుగుణ, ప్రకాశ్, జితేందర్‌రెడ్డి, నాగవేణి, సులోచన, మేనేజర్ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.



చిలుకూరులో అమరవీరుడు అంజయ్య స్మారక స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు



పాలకవీడు : శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, తదితరులు



హుజూర్‌నగర్ : అమరవీరుల విగ్రహాల వద్ద నివాళులు అర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు, ఉద్యమకారులు



కోదాడరూరల్ : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ చింత కవితారెడ్డి

మండల పరిషత్ కార్యాలయంలో..

నేరేడుచర్ల మండల పరిషత్ కార్యాలయంలో అమరవీరుల చిత్రపటానికి ఎంపీపీ లకుమళ్ల జ్యోతి ఆధ్వర్యంలో నివాళులర్పించారు. రెండు నిమిషాలు మౌనం పాటించారు. ఎంపీడీఓ శంకరయ్య, ఎంపీఓ విజయకుమారి, ఎంపీటీసీలు లింగయ్య, మధురవాణి, సర్పంచ్‌లు రోజ, అమృతారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ కె.నిర్మల తదితరులున్నారు.

నడిగూడెం : రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండల పరిషత్ కార్యాలయంలో గురువారం అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీపీ యాతాకుల జ్యోతి, వైస్ ఎంపీపీ బడేటి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ యం.యర్రయ్య, ఎంపీఓ ఎర్ర లింగారెడ్డి, ఆర్ఐ గోపాలకృష్ణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

మఠంపల్లి : తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం మలిదశ ఉద్యమంలో అసువులు బాసిన అమరుల త్యాగం మరువలేనిదని ఎంపీపీ ముడావత్ పార్వతీకొండానాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మలిదశ ఉద్యమ తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి చిత్రపటానికి పుష్పాంజలితో నివాళులర్పించారు. మండలంలోని గ్రామ పంచాయతీలలో అమరవీరుల దినోత్సవం జరిపారు. మండల స్పెషల్ ఆఫీసర్ సంధ్యారాణి, ఎంపీడీఓ జానకిరాములు, ఎంఈఓ చత్రునాయక్, ఎంపీఓ ఆంజనేయులు, ఏపీఓ ఉమాదేవి, ఎంపీటీసీ నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మోతె : తెలంగాణ రాష్ట్ర సాధనకు పోరాటాలు చేసి నేలకొరిగిన అమరుల త్యాగాలు మరవలేమని తుమ్మలపల్లి గ్రామ సర్పంచ్ వాసంశెట్టి రమేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని తుమ్మలపల్లిలో అమరవీరుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ కార్యదర్శి సతీష్, ఉపసర్పంచ్ నంద్యాల లక్ష్మి, గ్రామ శాఖ అధ్యక్షుడు వెంకటరెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

మునగాల : పోరాడి సాధించుకున్న రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా మార్చుకుందామని ఎంపీపీ యలక బిందునరేందర్‌రెడ్డి అన్నారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ అమరులవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

తెలంగాణలో అన్ని రంగాలు అభివృద్ధి

మేళ్లచెరువు : తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనతి కాలంలోనే అన్ని రంగాలు అభివృద్ధి చెందాయని ఎంపీపీ కొట్టె పద్మసైదేశ్వరరావు అన్నారు. దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో అమరుల సంస్మరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మలి దశ ఉద్యమ అమరుల చిత్రపటాలకు నివాళులర్పించి వారి త్యాగాలను స్మరించుకున్నారు. అనంతరం సీఎం కప్ క్రీడల్లో బహుమతి గెలుచుకున్న క్రీడాకారులను సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఇసాక్ హుస్సేన్, ఎంఈఓ సైదానాయక్, జెడ్పీటీసీ పద్మ గోవిందరెడ్డి, వైస్ ఎంపీపీ గాయం గోవిందరెడ్డి, ఎంపీటీసీలు వెంకట్‌రెడ్డి, రామకృష్ణ, కొండలు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



గరిడేపల్లిలో అమరవీరుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



నేరేడుచర్లలో అమరవీరులను స్మరించుకుంటూ మౌనం పాటిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు



నడిగూడెం మండల పరిషత్‌కార్యాలయంలో మౌనం పాటిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



మేళ్లచెరువు : సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పద్మ



హుజూర్‌నగర్ : చింతలపాలెంలో అమరవీరుల చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, ఎండీఓ



మునగాలలో నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు



మోతె: నివాళులర్పిస్తున్న ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, ప్రజలు



మఠంపల్లిలో శ్రీకాంతాచారి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ, తదితరులు

అమరవీరుల త్యాగం మరువలేనిది



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గూడెపు శ్రీనివాస్

హుజూర్‌నగర్‌రూరల్ : అమరవీరుల త్యాగం మరువలేనిదని ఎంపీపీ గూడెపు శ్రీనివాస్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల ఆశయాల స్ఫూర్తి తెలంగాణ అభివృద్ధికి పునరంకితం కావాలని తీర్మానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శాంతకుమారి, వైస్ ఎంపీపీ సింగతల సైదమ్మ, ఎంపీటీసీలు ముడెం గోపిరెడ్డి, మచ్చ వెంకటేశ్వర్లు, విజయలక్ష్మి, రాజారావు, అధికారులు పాల్గొన్నారు.

జీపీ భవనం ప్రజలకు ఉపయోగపడేలా నిర్మించాలి

పాలకవీడు : మండలంలోని శూన్యపహాడ్ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవనం ప్రజలకు ఉపయోగపడేలా ఉండాలని, కానీ అందుకు విరుద్ధంగా నిర్మిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నీమానాయక్ తెలిపారు. ఈమేరకు గురువారం ఎంపీడీఓ వెంకటాచారి, ఎంపీఓ దయాకర్‌లకు వినతిపత్రం అందజేశారు. జీపీ భవన నిర్మాణ పనులను పరిశీలించాలని, గ్రామ సభ ఏర్పాటు చేసి అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రజాభీష్టం మేరకు నిర్మించాలని కోరారు.

సైదులు మృతి పార్టీకి తీరని లోటు

హుజూర్‌నగర్‌రూరల్ : కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కాంపాటి సైదులు మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బూరుగడ్డ మాచవరంలో సైదులు మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి బాధిత కుటుంబసభ్యులను ఓదార్చారు. నివాళులర్పించిన వారిలో ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు బెల్లంకొండ గురవయ్యగౌడ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు భిక్షంగౌడ్, నాగయ్య, వీబాబు, నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందన

హుజూర్‌నగర్ : పట్టణంలోని గ్రీన్‌వుడ్ పాఠశాలలోని ఇరువురు విద్యార్థులు నవోదయ పరీక్షల ఫలితాల్లో ఉత్తమ ప్రతిభ సాధించారు. గురువారం వారిని పాఠశాల చైర్మన్ సరిత మర్రెడ్డి అభినందించారు. కరస్పాండెంట్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

కోదాడరూరల్ : కోదాడ ఎంపీపీ చింత కవితారాధారెడ్డి వివాహ దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణంలో కవితక్క యువసైన్యం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు శెట్టి సురేష్, పాముల మస్తాన్, పీఏసీఎస్ ముత్తవరపు రమేష్, ఉద్దండు, బాలకృష్ణ, రవి, నరేష్ తదితరులు ఉన్నారు.

విద్యుదాఘాతంతో ఆవు మృతి

నేరేడుచర్ల : విద్యుదాఘాతంతో ఆవు మృతి చెందిన సంఘటన నేరేడుచర్ల మండలంలోని మేడారం గ్రామంలో గురువారం చోటు చేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాలు.. పెన్‌పహాడ్ మండలంలోని నాగులపాటి అన్నారం గ్రామానికి చెందిన ఐతబోయిన వెంకన్నకు చెందిన ఆవును మేత కోసం వదలగా నేరేడుచర్ల మండలం మేడారం గ్రామ శివారులో సింగిల్ ఫేస్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద విద్యుదాఘాతానికి గురై గురై మృ తి చెందింది. మృతిచెందిన ఆవు విలువ సుమారు రూ. 50 వేల వరకు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరాడు.

దేశంలో ప్రధాని మోదీతోనే సుపరిపాలన



కోదాడఅర్బన్ : కేంద్ర పథకాల కరపత్రాలు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు

కోదాడఅర్బన్ : దేశంలో ప్రధాని మోదీతోనే సుపరిపాలన సాధ్యం అవుతోందని ఈ తొమ్మిదేళ్ల పాలనలో పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు తీసుకొచ్చారని బీజేపీ మహాజన్ సంపర్క్ అభియాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నూకల పద్మారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బొలిశెట్టి కృష్ణయ్య అన్నారు. గురువారం కోదాడలోని భవానీనగర్‌లో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమాన్ని వారు ప్రారంభించి ఇంటింటికీ తిరిగి మోదీ సంక్షేమ పథకాల కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కేంద్ర పథకాల పేర్లు మార్చి తెలంగాణ సీఎం తన పథకాలుగా ప్రచారం చేసుకుంటున్నారని ఆరోపించారు. బీజేపీ మహిళా మోర్చా పట్టణ అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు సాతులూరి హనుమంతరావు, ఆర్టీఏ సెల్ జిల్లా కన్వీనర్ కొండ్లె రవికుమార్, కల్యాణ్, వెంకటేశ్, నరేష్, వెంకటకృష్ణ, మహేశ్వరి పాల్గొన్నారు.

కట్టకమ్మగూడెంలో..

మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా పట్టణంలోని కట్టకమ్మగూడెం రోడ్డులో కేంద్ర సంక్షేమ పథకాలను గురించి బీజేపీ మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి చలిగంటి ప్రమీల ఇంటింటికీ తిరిగి వివరించారు. బీజేపీ మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల్లో బీజేపీకి ఆదరణ పెరుగుతోంది

హుజూర్‌నగర్ : బీజేపీకి గ్రామాల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని ఆ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్ వేముల శేఖర్‌రెడ్డి అన్నారు. బీజేపీ మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా గురువారం హుజుర్‌నగర్‌లోని వివిధ బూత్‌లలో ఇంటింటికి బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులలో పర్యటిస్తూ కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు అందజేశారు. బీజేపీ నాయకులు ఎం.చంద్రారెడ్డి, జి.సతీష్, డి.రామరాజు, ఎం.వెంకటేశ్వర్లు, శశికళ, శిరీష తదితరులు పాల్గొన్నారు.

'ఇంటింటికీ బీజేపీ'

నేరేడుచర్ల : బీజేపీ మహాజన సంపర్క్ అభియాన్‌లో భాగంగా గురువారం మండలంలోని దిర్శించర్ల, కల్లూరు, రామలక్ష్మీపురం, కందులవారిగూడెం, రోళ్లవారిగూడెం గ్రామాల్లో ఇంటింటికీ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. గత తొమ్మిది ఏళ్లల్లో బీజేపీ సాధించిన అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలును ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షుడు పల్లెపంగ వీరబాబు, కోశాధికారి పవన్, సతీష్, పిచ్చయ్య, వెంకన్న, శ్రీను, అంజయ్య, వినయ్, నాగరాజు, నగేష్, యశ్వంత్ తదితరులు ఉన్నారు.

ఓటరు జాబితాలో మార్పులకు అవకాశం

హుజూర్‌నగర్ : ఓటరు జాబితాలో మార్పులు చేర్పులకు అవకాశం ఉందని డీఏఓ ప్రకాష్‌రావు అన్నారు. గురువారం పట్టణంలోని ఆర్డీఓ కార్యాలయంలో రాజకీయ పార్టీల నాయకులతో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ బూత్‌ల మార్పు, నూతన ఓటరు నమోదు, చనిపోయిన వారి పేర్ల తొలగింపు, తదితర మార్పులు చేర్పులు ఉంటే సవరణకు అవకాశం ఉందని అన్నారు. రాజకీయ నాయకులకు ఏమైనా అనుమానాలు, సూచనలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం బీఎల్ఓల సర్వే నివేదికను జిల్లా కలెక్టర్ కార్యాలయానికి పంపారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఏడు మండలాల తహసీల్దార్‌లు, ఎన్నికల టీడీ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

భారీ వర్షం.. రోడ్లు జలమయం

గరిడేపల్లి : మండల కేంద్రంలో గురువారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయంగా మారాయి. కల్మలచెరువు రోడ్డులో వర్ష పు నీరు నిలిచింది. ఎండల తీవ్రతతో ఇబ్బందిపడ్డ ప్రజలు వాతావరణం చల్లబడటంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. మండలంలో బుధవారం, గురువారం కురిసిన వర్షాలతో రైతులు సంబుర పడుతున్నారు.

నేరేడుచర్ల : మండలంలో గురువారం భారీ వర్షం కురిసింది. గంటసేపు ఎడతెరిపి లేకుండా వర్షం కురవడంతో ఇన్ని రోజులు ఎండ తీవ్రతతో ఇబ్బందులు పడిన ప్రజలకు ఉపశమనం లభించింది.

ఆస్తులు పెంచుకోవడంపైనే కేసీఆర్ శ్రద్ధ



హుజూర్‌నగర్‌లో దశాబ్ది దగా నిరసనలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మావతి, కాంగ్రెస్ నాయకులు

● మాజీ ఎమ్మెల్యే పద్మావతి

హుజూర్‌నగర్ : సీఎం కేసీఆర్ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వారి కుటుంబ ఆస్తులను పెంచుకోవడంపైనే ఎక్కువ శ్రద్ధ చూపుతున్నారని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మావతి ఆరోపించారు. దశాబ్ది ఉత్సవాల పేరిట ప్రభుత్వ నిధులతో బీఆర్ఎస్ పార్టీ ప్రచారం చేసుకోవడాన్ని నిరసిస్తూ దశాబ్ది దగా పేరుతో గురువారం పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇందిరా సెంటర్‌లో పది తలల కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. అక్కడ నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఆర్డీవో కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన తెలిపారు. అనంతరం సీఎం ఇచ్చిన 10 హామీలను నెరవేర్చాలని డిమాండ్‌తో డీఏఓ ప్రకాష్‌రావుకు మెమొరాండం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదేళ్లుగా అధికారంలో ఉన్న సీఎం కేసీఆర్ ఇప్పటికైనా తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 10 హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు తన్నీరు మల్లికార్జున్‌రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ యరగాని నాగన్న, డీసీసీబీ డైరెక్టర్ దొంగరి వెంకటేశ్వర్లు, నాయకులు అరుణ్‌కుమార్, కస్తాల శ్రావణ్, తేజావత్ రాజ, జక్కుల మల్లయ్య, మంజునాయక్, టి.అంజన్‌రెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, కె.మహేష్, వినయ్, కె.పుల్లయ్య, యోహన్, ఎం.సత్యనారాయణ, బి.గురవయ్య, చాంద్‌మియా, యల్లారెడ్డి, అప్పారావు, బాలకృష్ణ, రాము, సైదులు తదితరులు పాల్గొన్నారు.